సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

# ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 24 | మే | 2024 | పేజీలు : 10



## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సిపి



7 లో



విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

బస్సు తప్ప మిగతావన్నీ తుస్సే

నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

## బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్న

# మల్లన్నను ఓడించాలి

భూపాలపల్లి రూరల్ మే 23 మేజర్ న్యూస్ సూర్య: బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను ఓడించి విద్యావంతుడైన ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని , కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలలో బస్సు తప్ప మిగతావన్నీ తుస్సే అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం పట్టబద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో పట్టభద్రులతో భారీ ఎత్తున మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మొదటినుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బిఆర్ఎస్‌కు ప్రతిసారి గెలిపించారని ఈసారి కూడా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మిగతా 2లో..


## వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేరుతో ఫేక్ మెసేజ్‌లు

మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు

రెస్పాండ్ కావద్దు

వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి

కలెక్టర్ ప్రావీణ్య




7 లో



2 లో

## కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణం

-పోటెత్తిన భక్త జనం

-మొక్కులు సమర్పించుకున్న మంత్రి సీతక్క

## ప్రశ్నించే గొంతుకగానే

# మల్లన్న ఉండాలి

- రైతుల పక్షాన,యువత పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి
- రాష్ట్రాన్ని గాడిన పెట్టే వరకు నిద్రపోం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

8 లో



## బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్న

# మల్లన్నను ఓడించాలి






మొదటి పేజీ తరువాయి..

ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు . గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డిని రెండుసార్లు అధిక మెజారిటీతో గెలిపించారని. రాజేశ్వర్ రెడ్డి నిరుద్యోగుల ,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం , ఉపాధ్యాయుల కోసం ఈ ప్రాంత కార్యకర్తల కోసం అందుబాటులో ఉండి కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. బిట్స్ పిలాని లో గోల్ మెడిలిస్ట్ అయిన ఏనుగుల రాకేష్ రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేసి ప్రజా సేవ చేయుటకు రాజకీయాల్లో వచ్చారని మాట్లాడే సత్తా కలిగినవాడని విష పరిజ్ఞానం తెలిసినవాడని రేపు శాసన మండలి లో పట్టభద్రుల సమస్యలపై తన గలం వినిపిస్తాడని పట్టభద్రులందరూ మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలు నాయకులు ప్రతి ఊర్లో ఎంతమంది పట్టభద్రుల ఓటు హక్కు కలిగి ఉన్నారో వారిని కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తానని వాటిలో ఉచిత బస్సు తప్ప మిగతావన్నీ తుస్సే అని ఎద్దేవా చేశారు. స్త్రీలందరికీ నెలకు 2500 రూపాయలు ఇస్తానన్న కాంగ్రెస్ ఇవ్వలేదని, రైతులకు రైతు భరోసా పథకం ద్వారా 7500 రూపాయలు ఇస్తామని మోసం చేశారని అన్నారు. వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తారన్న కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ కాదు కదా కనీసం వడ్లు కొనే పరిస్థితిలో లేరని రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతు కంటతడి పెట్టేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు 15000 పెట్టుబడికి ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేస్తుందన్నారు. పేదలకు 250 గజాల ఇళ్లస్థలం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, 2000 రూపాయల పెన్షన్ 4000 చేస్తారన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందని, నిరుద్యోగుల భృతి 2500 ఇస్తానని, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని, అమ్మాయిలకు స్కూటీలు ఇస్తానన్న తెలంగాణ ప్రజలకు మోసం చేసిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఎక్కడ ఉందని కాంగ్రెస్ ను ప్రశ్నించారు. ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ఇచ్చింది కేవలం అపాయింట్మెంట్ ఆర్డర్స్ అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన 4 డిఏలు ఇవ్వకుండా మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనే పరిస్థితిలో లేదని ప్రజలకు సరైన విద్యుత్ అందించడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ రైతులకు వడ్లపై బోనస్ ఇస్తానన్న మాట బోకస్ అయిందని గుర్తు చేశారు. ప్రశ్నించే గొంతు అని చెప్పుకుంటున్న తీర్మానం మల్లన్న మరి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పింది కదా దానిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీసి అడగలేదని ఈ విషయంపై తీర్మారు మల్లన్న గొంతు ఎందుకు మూగపోయిందని ప్రశ్నించారు. 24 గంటలు విద్యుత్ తో వెలుగులో ఉన్న తెలంగాణ ను చీకటి మయంగా మార్చిన ఘనత కాంగ్రెస్ దేనిని, రేవంత్ రెడ్డికి పరిపాలన రాక విద్యుత్ అధికారులపై గొంతు చించుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు.

ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి ,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, మాట్లాడుతూ ప్రజల పక్షాన, నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి ప్రశ్నించే గొంతుక కావాలంటే ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ను కోరారు. ఈ ఉప ఎన్నిక బిఆర్ఎస్ కు ప్రతిష్టాత్మకంమనీ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి రాకేష్ రెడ్డి గెలుపు దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నుండి పోటీలో తీర్మానం మల్లన్న బ్లాక్ మెయిల్ చేసి కోట్లు సంపాదించాడని , ఒక యూట్యూబ్ ఛానల్ లో పనిచేస్తూ ఎంతోమందిని బ్లాక్మెయిల్ చేసి ఎంతోమంది జీవితాలతో ఆడుకున్నాడని అలాంటి వాడిని బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేసేందుకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు . విద్యావంతులు మేధావులు ఆలోచన చేసి మోసపూరిత మాటలు నమ్మకుండా తనకు అవకాశం కల్పించాలని పట్టభద్రులను కోరారు తనకు ఉద్యోగ పరంగా ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ ప్రజాసేవ చేసింది కే వచ్చానని ఒకసారి అవకాశం కల్పిస్తే ప్రశ్నించే గొంతుకనై నిరుద్యోగ యువతకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, రూరల్ జిల్లా జెడ్పి చైర్మన్ సుధీర్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సిగ్గం వెంకటరాణి, జిల్లా అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, గ్రంథాలయం మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వికలాంగుల రాష్ట్ర చైర్మన్ వాసుదేవ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణం



మంగపేట, మే 23, సూర్య న్యూస్(మేజర్ న్యూస్): రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు హేమాచలలక్ష్మీనృసింహస్వామిఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం జాతర ఉత్సవాలలో ముఖ్యమైన ఘట్టంస్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుక కనుల పండుగగా జరిగింది. ఈ వేడుకను పురస్కరించుకుని ఆలయ అర్చకులునృసింహస్వామి, చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి అమ్మ వార్ల విగ్రహాలను కోనేటి జలాలతో అభిషేకం చేసి, పట్టు వస్త్రాలను అలంకరించారు. బాసికాలు కట్టి మధ్యాహ్నం 12.32 నిమిషాలకు అభిజిత్ లగ్నమందు భద్రాచలం సీతారామ చంద్రస్వామిఆలయ అర్చకులు అమరవాది మురళి కృష్ణమా చార్యుల బృందం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు పోసి అర్చకులు మాంగళ్య ధారణ గావించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు బారులు తీరారు.






కొబ్బరి కాయలు కొట్టి మొక్కలు సమర్పించుకున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాదిలక్ష్మీనృసింహస్వామితిరుక్కళ్యాణ వేడుక జరిగింది.

### -తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు

స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గతంలో పోలిస్తే ఈ ఏడాది భక్తులు వేళల్లోస్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రవి కుమార్ సివిల్ మరియు సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి చర్యలు ట్రాఫిక్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నారు.

### -స్వామివారి కళ్యాణానికి హాజరైన సీతక్క

లక్ష్మీనరసింహస్వామికళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలోనే యాదాద్రి తర్వాత రెండో దైవ క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మురుకుట్ల నరేందర్, మీడియా కో ఆర్డీ నేటర్ కర్రి నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం

కేసముద్రం,మే 23,మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఎస్ వి వి జూనియర్ కాలేజ్ అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షులు బాణాల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ప్రశ్నించే గొంతుక కు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచన చేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రులను ఏ విధంగా మోసం చేసిందో గుర్తుంచుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. కరుణాకర్ రావు, రమేష్ మోహన్, ఎండీ చాంద్ పాషా, రామదాస్ ,సుధాకర్, వెంకట్ రెడ్డి, నజీర్, ఇమామ్,రవి,మధు,రవి, కుమారస్వామి,రవీందర్,సుమన్, రాజేష్,జీవిత, శ్రావణి,మౌనిక,లావణ్య, గౌసియా,ఆసియా, రజిత, ప్రసన్న, గౌతమి,సరిత, విజయలక్ష్మి తో పాటు కాంగ్రెస్,టిజెఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



గీసుగొండ మే23 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బి.ఆర్.ఎస్ పరకల నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలూరి లెనిన్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా గీసుగొండ మండలంలోని దశ్రూతండా గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మొత్తిలలా,రమేష్,నరేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి

### పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్



వరంగల్ లీగల్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రశ్నించే గొంతుక, నిజాన్ని నిర్భయంగా తెలిపే వ్యక్తి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీ తో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పోపా అధ్యక్షులు, న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు శామంతుల శ్రీనివాస్ గురువారం శివనగర్ ప్రచారం లో పిలుపునిచ్చారు.విద్యావంతులు, మేధావులు ఒక్కసారి అలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్ శ్రేణులు కొండా దంపతుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విద్యావంతుల ఓటర్లను కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రెండవ నెంబర్ పై 1అని పెన్నుతో రాయాలని వివరించి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యావేత్త, గట్ల రాంరెడ్డి ని కలిసి మద్దతు కొరారు. ఈ కార్యక్రమం లో నాయకులు పగడాల సతీష్,చిట్టీమల్ల శ్రీనివాస్, విజయరాంచంచందర్,శామంతుల కిరణ్, మంద రాజు, కృష్ణవేణి , సంతోషిని, రాధిక, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూముల పర్యవేక్షణ




జనగాం, మే 23 (మేజర్ న్యూస్)సూర్య: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జనగామ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు.గురువారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఘనపూర్ (స్టేషన్),పాలకుర్తి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా, సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను, రికార్డుల నిర్వహణ,సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ,తదితర వాటిపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు.ఈ తనిఖీలో ఆయన వెంట సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



కేసముద్రం,మే 23 ,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరు రాజు తల్లి పూలమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గురువారం పూలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, పూల మాల వేసి,నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, చుక్కల ఉదయ్ చందర్, జిల్లా నాయకులు బండారు దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పబ్బతి సారంగం, పరిపూర్ణ చారి,ఆడప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యేట్ ఎమ్మెల్సీ ఇంటింట ప్రచారం



పెద్ద వంగర 23సూర్య మేజర్: పోచంపల్లి గ్రామంలో వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ వన్ లో మొదటి ప్రాధాన్యత 1 అంకెరాసి గెలిపించండి అని ప్రచారం చేయడం జరిగింది. పెద్ద వంగర మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బొమ్మెర బోయిన సుధాకర్ మరియు పోచంపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు రాంపల్లి హరీష్ పగిడి పాల రాజు మరియు ముఖ్య కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## రోలర్‌లో పడి కార్మికుడు మృతి

### మినీ బస్ ఢీ కొట్టడంతో మరో కార్మికుడికి తీవ్ర గాయాలు

### గోప్యంగా ఉంచుతున్న గణేష్ కంపెనీ యాజమాన్యం



గీసుగొండ మే 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శాయంపేటహావేలిలో ఉన్నకాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లోని గణేష్ కంపెనీ లో పని చేస్తున్న యూపీ రాష్టానికి చెందిన మంజునాథ్ యాదవ్ అనే కార్మికుడు బుధవారం అర్ధరాత్రి పి.ఎస్.ఎఫ్ రోలర్ లో పడి మృతి చెందినట్లు కార్మికులు తెలిపారు.యాజమాన్యం పట్టించుకో వడం లేదని,కంపెనీలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన గోప్యంగా ఉంచుతూ నిర్లక్ష్యంగా వ్యహహరిస్తున్నారని,పనిచేసే కార్మికులపై చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీలో పనిచేస్తున్న మరో కార్మికుడు జిలానీ అనే కార్మికుడిని కార్మికులను తరలించే (ఫోర్స్ )మినీ బస్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. అతన్ని హాస్పిటల్ కు తరలించినట్లు తేలిసింది.

## పట్టభద్రుల కోసం పోరాడే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డి

### నిరుద్యోగులను పట్టించుకొని కాంగ్రెస్ ను ఒడించండి

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి



కొత్త గూడ, మే,23,(మేజర్ న్యూస్ (సూర్య): పట్టభద్రుల హక్కుల కోసం కొట్లాడే నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. గురువారం కొత్త గూడ మండలం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పబ్బం గడుపుతుందని అన్నారు. చట్టసభల్లో అధికార స్వరాలు కాకుండా నిరుద్యోగుల కోసం ప్రశ్నించే స్వరాలు ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్, జిల్లా నాయకులు సమ్మయ్య, మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ నాయక్, సాదిరెడ్డిపల్లి ఎంపీటీసీ ననుభూతుల స్వప్న లింగన్న, భూపతి తిరుపతి, ఈసం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి దశకు ధాన్యం కొనుగోళ్లు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ, మే 22, మేజర్ న్యూస్: జిల్లాలోని చిల్పూరు మండలంలోని నష్కల్ ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ





ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చాయన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కేంద్రాల పరిశీలనలో ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

## సిపిఐ పార్టీ తరపున మద్దతు

## ప్రకటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి

మహబూబాబాద్, రూరల్, మే23,మేజర్ న్యూస్ (సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక వీరభవన్ లో జరిగింది ఈ సందర్భంగా ఇటీవల మరణించిన తమిళనాడు సిపిఐ ఎంపీ సెల్వరాజ్, డిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల సాయిలు, సీనియర్ నాయకుడు సంఘబత్తుల వెంకటరెడ్డి. సమావేశం నివాళులు అర్పించింది. ఈ సమావేశానికి కట్లోజు పాండురంగా చారి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర సమితి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సమావేశం తీర్మానించినట్టు విజయ సారథి పేర్కొన్నారు. సిపిఐ శ్రేణులు పట్టబద్రులు శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు విద్యార్థులు మేధావి వర్గం అందరూ మతోన్మాద బిజెపి ని అవినీతి బిఆర్ఎస్ ను ఓడించాలని సిపిఐ బలపరిచిన జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు సిపిఐ మద్దతుతో రాష్ట్రంలో అవినీతి బిఆర్ఎస్ ను ఓడించామని,మతోన్మాద బిజెపి ని జూన్ 4న ఓడించబోతున్నామని మే 27న



జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి రాకేష్ రెడ్డి లను ఓడించి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాబోయే పంచాయితీ ఎంపీటీసీ ఎన్నికల్లో సిపిఐ పోటీచేసి మంచి ఫలితాలు సాధిస్తుందని అన్నారు జూన్ 2 న జిల్లావ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్.కార్యవర్గ సభ్యులు కట్లోజు పాండురంగ చారి పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

# బి.జే.పి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోరుతూ తొర్రూర్‌లో ప్రచారం

## ప్రచారంలో పాల్గొన్న లక్ష్మీ ప్రేమేందర్ రెడ్డి

## పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల. శ్రీమన్

## తొర్రూర్ పట్టణ అధ్యక్షులు పల్లె.. కుమార్

తొర్రూర్ మే 23. మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలోని పట్టభద్రుల ఓటర్లను వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి భారతీయ జనతా పార్టీ బలపరిచిన గుజ్జుల. .ప్రేమేందర్ రెడ్డి. గెలుపు కోరుతూ గుజ్జల. ప్రేమేందర్ రెడ్డి సతీమణి లక్ష్మీ ప్రేమేందర్ రెడ్డి , గెలుపు కోరుతూ తోరూర్ లోని పట్టభద్రుల ఓటర్లను కలిసి,ఎన్నికల్లో బా.జ.పా. అభ్యర్థి ని,గెలిపించాలని,, పట్టభద్రుల కోసం, పెద్దల సభలో కొట్లాడే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరినారు. తొర్రూర్ లోని యతి రాజారావు పార్క్, హై స్కూల్ ,అన్నారం రోడ్డు,, సర్వి నగర్ లోని ఓటర్లను కలిసి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని, కోరినారు .భారతీయ జనతా పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతాల కోసం గత 40 ఏళ్లుగా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేస్తూ నిస్వార్థంగా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన



నిలబడి కొట్లాడే గొంతుకని అన్నారు.. లక్ష్మీ ప్రియమందరెడ్డి తో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు ,పాలకుర్తి కన్వీనర్, పూసాల .శ్రీమాన్, బిజెపి మహిళ రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి .మంజులా రెడ్డి,, నూకల. ఉషా రెడ్డి, తొర్రూర్ పట్టణ శాఖ అధ్యక్షులు. పల్లె. కుమార్ ,నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ,సుంకరనేని. కోటేశ్వర్, ఝాన్సీ ,బొచ్చు .సురేష్, వడ్లకొండ. రవి ,, రాజేష్,, గట్ల. భరత్, నవీన్, జలగం .రవి , గంధం .రాజు ,,శివ ,రవి ,అమల ,నగేష్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు మహా అన్నదానం



గణపురం మే 23 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి దక్షిణముఖ ఆంజనేయస్వామి 52వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని దుగ్యాల అమృత, ఆగమ రావు, దుగ్యాల స్వరూప వెంకటనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటు హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

## కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి



చెన్నారావుపేట మే23 (సూర్య మేజర్ న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన సునీల్, సూర లింగమూర్తి, భూక్య బాలాజీ, ఉప్పరి వీరస్వామి, కన్నం సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

### నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

### సమావేశంలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న




తొర్రూర్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ తొర్రూర్ రామా ఉపేందర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి, ,నియోజకవర్గ ఇన్చార్జ్, హనుమాండ్ల .ఝాన్సీ రాజేందర్ రెడ్డి,, ఎమ్మెల్సీ అభ్యర్థి. తీన్మార్ మల్లన్న ,పాల్గొన్న సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరైనారు .సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ మే 27వ తారీకు జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, యూట్యూబ్ ఛానల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదిరించిన తీరుతో ప్రజల అభిమానం పొందిన ఏకైక వ్యక్తి మల్లన్న అని అన్నారు.. గత పది సంవత్సరాల నుండి యువత కోసం మహిళల కోసం అన్ని వర్గాల వారి కోసం న్యాయం జరగాలని ముందు వరుసలో నిలిచి గత ప్రభుత్వం చేసే అరాచకాలపై అలుపెరగని పోరాటం చేశాడని ,ప్రజా గొంతు కై ప్రజా సమస్యల కోసం పాటుపడ్డారు అన్నారు. .ఎటువంటి అధికారం పదవులు లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపిన మల్లన్నకు అధికారం తోడైతే ఎలా ఉంటుందో, ఆలోచించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.. మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని అంటున్నారని గత ముఖ్యమంత్రి నియంత పోకడ వల్లనే



ప్రభుత్వ అరాచకాలను, ప్రశ్నించినందుకే వేలెత్తి సూపినందుకే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందారని అన్నారు.. ఈ ఎం.ఎల్ సి. ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ . వైఫల్యం తొ వచ్చిందని ,తీన్మార్ మల్లన్న ను గెలిపించి ప్రశ్నించే గొంతు ను, చట్టసభలకు పంపాలని కోరారు.. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పాలకుర్తి గడ్డ పోరాటాలకు అడ్డా అని ఇక్కడి ప్రజలు దయాకర్ రావు ను తరిమికొట్టి నియోజకవర్గంలో మామిడాల. యశస్విని రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ఎంతొ సేవా భావం ఉన్న నిరుద్యోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్, డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల .ఝాన్సీ రాజేందర్ రెడ్డి, కుటుంబం రాష్ట్రానికే ఆదర్శ మన్నారు. .నాపై విమర్శలు చేస్తున్న బూటకపు మాటలు చెప్పే వారి మాటలు వినవద్దని ,ఎవరి దగ్గర నైనా డబ్బులు వసూలు చేసినట్టు రుజువు చేస్తే ఎన్నికల నుండి తప్పుకుంటానని ,అన్నారు.. ప్రజలలో క్యూ న్యూస్ అంటే ఒక భరోసా అని మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం ఉందని అన్నారు.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయనని ప్రజల పక్షాన ప్రజల గొంతు గా ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు. పేపర్ లీకులు చేసి వందల మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ,బి.ఆర్.ఎస్ .పార్టీని, మరియు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి మోసం చేసిన బి.జె.పి. పార్టీలను విద్యార్థులు నమ్మేస్థితిలో లేరన్నారు.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో యశస్వి నిరెడ్డి ని ఎలాగైతే అత్యధిక మెడితో గెలిపించారో పాలకుర్తి నుండి తీన్మార్ మల్లన్నకు అత్యధికం మెజారిటీ రావాలని అన్నారు.. కార్యక్రమంలో నియోజకవర్గ పట్టభద్రులు, జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ విద్యార్థి యూనియన్ ,సంఘాలు, ప్రజా ప్రతినిధులు ,యూత్ నాయకులు, సోషల్ మీడియా ,కో, ఆర్డినేటర్లు ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు తరాల కోసం తీన్మార్ మల్లన్నను గెలిపిద్దాం

### యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు, ఎస్ కె సల్మాన్ పాషా

కొత్తగూడ, మే 23, (మేజర్ న్యూస్ ( సూర్య): నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న సీనియర్ జర్నలిస్టు, భవిష్యత్తు తరాల కొరకు తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం అని యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా,పిలుపునిచ్చారు.వరంగల్,ఖమ్మం,నల్గొండ, జిల్లా లా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న పట్టభద్రులను కలిసి ఓటు ను అభ్యర్థించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాతూ, గత ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడం కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతికగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో





అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేశారని ఆయన వివరించారు .ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టభద్రుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మల్లెల సందీప్, బాదావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

మరిపెడ,మే 23,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు గురువారం యువసేన యువత్ అధ్యక్షులు పాల్వాయి సతీష్,కాంచనపల్లి నవీన్ అధ్యక్షతన కాలనీలోని గ్రామ పెద్దల సమక్షంలో మృతి చెందిన గుండె మహేష్ కుటుంబానికి ఆర్థిక చేయూత 10600 అందజేశారు.కుటుంబానికి సహాయకులు కాలనీవాసులు పాల్వాయి వెంకన్న, కాంచనపల్లి రాములు, కాంచనపల్లి ఉప్పలయ్య, నావిలె వెంకన్న,నావిలె గోపయ్య,చుక్క ముత్తయ్య, నవిలె రవి,నవిలె సావిత్రి, అనపర్తి వెంకన్న, నవిలె ముత్తయ్య,నవిలె ఉపేందర్, చుక్క చంద్రయ్య,నవెలె శ్రీనివాస్,నవిలె నరేష్,నవిలె మల్సూర్ ,చుక్క శీను,సంద్ర బిక్షం,సంద్ర మల్లయ్య,మధు యూత్ సభ్యులు తదితరులు కుటుంబానికి సహాయకులుగా నిలిచారు.

## ఎండల్లో హాయ్.. హాయ్...!

### నీటిలో ఉపశమనం పొందిన బాతులు



చెన్నారావుపేట మే 23 (సూర్య మేజర్ న్యూస్): ఎండలు గత నాలుగు రోజులుగా మండిపోతున్నాయి. ఈమధ్య అప్పుడప్పుడు వర్షాలు కురిసినా ఎండ తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. మధ్యాహ్నం వేళలో ఒకవైపు ఎండ... మరోవైపు ఉక్కపోతతో జనం తట్టుకోలేక పోతున్నారు. పశుపక్షాదులు సైతం ఎండ వేడిమికి తట్టుకోలేక అల్లాడిపోతున్నాయి. గురువారం ఎండ వేడిమిని తట్టుకోలేక మధ్యాహ్నం సమయంలో బాతుల గుంపు పాత ముగ్దుంపురం గ్రామ శివారులోని లో లెవెల్ కాజ్వే పక్కనే ఉన్న వాగులోని నీటిలో హాయ్.. హాయిగా నీటిలో గడుపుతూ ఉపశమనం పొందాయి.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



కాటారం, మే 23, మేజర్ సూర్య న్యూస్: కాటారంలో ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దార్శనీయకుడని, ఆయన చూపిన మార్గం ముందుకు సాగాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చెప్పిన ఒక్క మాటతో 1956 విజయదశమి రోజున 5 లక్షల మంది, మరుసటి రోజు మూడు లక్షల మంది బౌద్ధం లోకి మారారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ను డాక్టర్ అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు చెప్పాడని ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచ శాంతి కోరి, సమాజంలో అసమానతలు కులాద్రోసి, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పోచయ్య, ఉమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతేని చిరంజీవి మాదిగ



కాటారం, మే 23, మేజర్ సూర్య న్యూస్: గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకు అపార నష్టం జరిగిందని, అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాటారం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యంతో రైతులు పడిగాపులు కాస్తూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అకాల వర్షం రైతులను తీవ్ర నష్టం చేకూర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ప్రతి గింజలు కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నారు.అకాల వర్షం వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని కొనాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామని మంతెన చిరంజీవి మాదిగ హెచ్చరించారు.

# చెరువు మట్టి.. చేనుకు పుష్టి

**వెంకటాపురం మండలంలో రైతులు చెరువుల్లో పూడికమట్టిని పొలాలకు పెద్దఎత్తున తరలిస్తున్నారు**





వెంకటాపురం నూగూరు మే 23 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలంలో రైతులు చెరువుల్లో పూడికమట్టిని తోటలు, పొలాలకు పెద్దఎత్తున తరలిస్తున్నారు.వచ్చే వానాకాలం సీజన్లో అధికంగా వరి మిర్చి పంటను సాగుచేసేందుకు సిద్ధమవుతున్న రైతులు పెద్దఎత్తున పూడికమట్టిని తోటల్లో వేస్తున్నారు.నేల నుంచి తీసుకున్న ఫలసాయానికి సరపడా సత్తువను తిరిగి నేలకందిస్తేనే భూమి ఫలదత దీర్ఘకాలం మనగలుగుతుంది. ఎరువులు, పురుగుమందులు, గడ్డిమందులతో పర్యవరణానికీ, మానవులు, జీవకోటికి హానీ కలుగుతోంది. కొన్ని సంవత్సరాల వరకు నేలలు నిస్సారంగా మారుతాయి. చాలామంది సిఫారసు కన్నా, 15-60 శాతం వరకు అదనంగా రసాయన ఎరువులను వాడుతున్నట్లు, నేలల్లో భాస్వరం, నత్రజని నిల్వలు పేరుకుంటున్నట్లు వ్యవసాయ శాస్త్రవేత్తలు గుర్తించారు. అనాదిగా వస్తున్న పచ్చిరొట్ట పైర్ల పెంపకం, పచ్చిఆకు వినియోగం, పశువుల పెంట, వర్మీకంపోస్టు, బూడిద, జీవాలు, కోళ్లఎరువుతో పాటు పూడికమట్టిని నేలకు వేయటం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని మృత్తికవిభాగం శాస్త్రవేత్త లు సూచించారు. నేల పైపొర తయారు కావడానికి వేల సంవత్సరాలు పడుతుంది. కానీ వర్షాలకు నేల పైపొరల్లోని సారవంతమైన పోషకాలు కొట్టుకువచ్చి చెరువులు, కుంటల్లో నిక్షిప్తమవుతాయి. చెరువుల్లో పేరుకుపోయిన పూడిక మట్టిని తిరిగి పొలాల్లో వేయటంవల్ల చాలా ప్రయోజనాలున్నాయి. పూడిక మన్నులో నీటిని, తేమనుపట్టి ఉంచే గుణం చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి వర్షపు నీరు, తడులుగా అందించిన నీటిని మట్టి పట్టి ఉంచి పైర్లకు ఎక్కువ రోజులు అందిస్తుంది. దీనివల్ల పంట ఏపుగా పెరిగి మంచి దిగుబడులనిస్తుంది. పూడిక మట్టిలోని పోషకాలు ప్రధాన పంటకు అందుబాటులోకి వస్తాయి. ఇసుక నేలలో, తక్కువ సామమున్న నేలలకు పూడికమట్టితో చాలా ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. పూడిక మన్నులో ప్రధానంగా సేంద్రియ కర్బనం ఉండగా ఎర్రనేలలు, తేలికపాటి నేలలకు మంచి ఉపయుక్తంగా ఉంటుంది. నేలకు తేమను పట్టి ఉంచే గుణం పెరగటంతో కరవును, బెట్టను తట్టుకునే శక్తి వస్తుంది. చాలా వరకు చెరువుల్లోని మట్టి నేలకు మేలు కలిగించేదిగా ఉన్నా కొన్నిచోట్ల చౌడును కలిగించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి చెరువుల్ల మట్టిని పరీక్షించి చౌడును కలిగించదని నిర్ధారించుకున్న తరువాతనే పొలాలకు తోలటం మంచిది. సారవంతమైన మట్టిని ఏటా పరిమితంగా పొలాలకు వేసుకోవచ్చు. నేల గుణాన్ని బట్టి ఎకరాకు 15-40 ట్రాక్టర్ ట్రిప్పుల వరకు పూడికమట్టిని వేయవచ్చు. తోటల్లో పూడికమట్టిని వేసిన తరువాత వెదజల్లి రోటవేటర్తో కలియదున్ని వానాకాలంలో పంటలను వేయటంతో మంచి దిగుబడులు వస్తాయి.

# రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

### రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

### నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్



కేసముద్రం, మే 23, మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని మాజీ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బారాస పార్టీ కార్యాలయం, ఇనుగుర్తి మండల కేంద్రంలో మండల ముఖ్య నాయకులు,బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... విద్యావంతుడు, నిజాయితీపరుడు, ప్రభుత్వాన్ని నిలదీసి పట్టభద్రులకు న్యాయం చేయగల సత్తా ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తీన్మార్ మల్లన్న గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని,విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచించి రాకేష్ రెడ్డి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, జిల్లా నాయకులు నీలం దుర్గేష్,వూకంటి యాకూబ్ రెడ్డి, జాటోత్ హరీష్ నాయక్, గుగులోత్ వీరు నాయక్,మోడెం రవీందర్ గౌడ్, సట్ల వెంకన్న, చిర్రయకాంతం గౌడ్, దీకొండ వెంకన్న,దార్ల రామ్మూర్తి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, నల్ల కిరణ్ కుమార్, కొమ్ము రాహుల్, పాయిరాల శరత్ యాదవ్, మిట్ట గడుపుల మహేందర్, సుమన్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

## పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### ఎమ్మెల్సీ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్



గూడూరు మే 23 మేజర్ న్యూస్ (సూర్య) పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఎమ్మెల్సీ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిల వాయి దిలీప్ కుమార్ అన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ పార్లమెంట్ కాంపెనింగ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ ఏఐసీసీ పిసిసి స్పోర్ట్స్ పర్సన్ కత్తి వెంకటస్వామి లు మాట్లాడుతూ మాట్లాడుతూ మే 27వ తారీకు జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, యూట్యూబ్ ఛానల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదిరించిన తీరుతో ప్రజల అభిమానం పొందిన ఏకైక వ్యక్తి మల్లన్న అని అన్నారు.. గత పది సంవత్సరాల నుండి యువత కోసం మహిళల కోసం అన్ని వర్గాల వారి కోసం న్యాయం జరగాలని ముందు వరుసలో నిలిచి గత ప్రభుత్వం చేసే అరాచకాలపై అలుపెరగని పోరాటం చేశాడని ,ప్రజా గొంతు కై ప్రజా సమస్యల కోసం పాటుపడ్డారు అన్నారు. .ఎటువంటి అధికారం పదవులు లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపిన మల్లన్నకు అధికారం తోడైతే ఎలా ఉంటుందో, ఆలోచించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.. మల్లన్న పై 150 కేసులు ఉన్నాయని అంటున్నారని గత ముఖ్యమంత్రి నియంత పోకడ వల్లనే ప్రభుత్వ అరాచకాలను, ప్రశ్నించినందుకే వేలెత్తి సూపినందుకే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందారని అన్నారు.

ఈ ఎం.ఎల్ సి. ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ . వైపల్యం తొ వచ్చిందని ,తీన్మార్ మల్లన్న ను గెలిపించి ప్రశ్నించే గొంతు ను, చట్టసభలకు పంపాలని మండలంలోని 39 గ్రామపంచాయతీలో ఉన్న పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్లు వేయించ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఓటర్ని కలిసి మల్లన్న కు ఓటు వేయించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లింగారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునా వత్ రాద,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా,పార్లమెంట్ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు కన్నబోయిన వెంకన్న,కోరే కుమారస్వామి, మాజీ సర్పంచ్ ఆవుల అశోక్, కుమార్ యాదవ్, బాలు, మండల నాయకులు పెద్దకాసు కుమారస్వామి, పెసర శివ, చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ శివ, ఒగ్గుల విజయ్, కందిక కృష్ణ దౌనకల ఏకాంబరం, రమేష్ బాబు,తేజ వత్తుబద్రీనాథ్,యువ నాయకులు మందుల ప్రవీణ్, గొడుగు మునేష్,కర్రీ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలి

### తిమ్మరాయిని పహాడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు



చెన్నారావుపేట మే 23 (సూర్య మేజర్ న్యూస్): తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని తిమ్మరాయిని పహాడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను అభ్యర్థించారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు మంద నరేష్, విజయ్, మహమ్మద్ రషీద్, అంజద్ పాషా, నయీమ్ పాషా, పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్, సీడ్స్ డీలర్స్ మండల కమిటీ ఎన్నిక





చెన్నారావుపేట మే 23 (సూర్య మేజర్ న్యూ స్): చెన్నరావు పేట మండల ఫెర్టిలైజర్, పెస్టిసైడ్, సీడ్స్ డీలర్స్ కమిటీని గురువారం చెన్నారావుపేటలో రెండవసారి ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బుర్రి యాదగిరి, ఉపా ధ్యక్షులుగా లింగాల సంతోష్, కార్యదర్శిగా అంబాల క్రాంతికుమార్, గౌరవ సలహాదరులుగా లింగాల సూరయ్య, రాకం దేవేందర్ మేడి కట్టయ్య, కమిటీ సభ్యులుగా తాటికొండ కోటి, కందికొండ రవి, నిలిగొండ సూరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



గీసుగొండ మే23 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్- నల్గొండ- ఖమ్మం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా వరంగల్ లో ఎమ్మెల్సీ ఓటర్లను గ్రాడ్యుయేట్లను,ఉపాధ్యాయులను,ఉద్యోగస్తుల ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో విద్యావంతుడైన ,తెలంగాణ పోరాట ఉద్యమకర్త గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటవేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు మాట్లాడుతూ బీజేపీ పార్టీ కోసం గత 40 సంవత్సరాల నుండి పనిచేస్తూ అనేక పదవులను అత్యంత కఠిన సమయంలో విజయవంతంగా నిర్వహించిన బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే ఉద్యోగులు,నిరుద్యోగుల కోసం చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుక అవుతాడని,నిరుద్యోగుల కోసం లక్ష ఉద్యగాలను కల్పించేదుకు పని చేస్తాడని తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 23 , మేజర్ న్యూస్: ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల కు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రత ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు , స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ లు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. సిపి వెంట ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఉన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేరుతో ఫేక్ మెసేజ్‌లు

### మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు

### రెస్పాండ్ కావద్దు

### వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ టౌన్, మే 23, మేజర్ న్యూస్: వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ +94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్పే చేసి, స్క్రీన్షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ ప్రావీణ్య తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి,, వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.



## పాలిసెట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు

### నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదు

### ప్రిన్సిపాల్,పాలిసెట్ కోఆర్డినేటర్ పోచయ్య

స్టేషన్ ఘనపూర్, మే 23,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అలాగే ప్రభుత్వ జూనియర్ కలశాలలోనేడు జరిగే పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, పాలిసెట్ కోఆర్డినేటర్, డా. పోచయ్యతో పాటు స్పెషల్ అబ్జర్వర్ జి. నరేందర్ రెడ్డి ,బివివిఎస్ రామకృష్ణ ఎలక్ట్రికల్ హెడ్ , ఎం రాజ్ కుమార్ జనరల్ హెడ్ (ఎఫ్ఎసి) లు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ పోచయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 60 మంది విద్యార్థులు అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 360 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు.ఈ పరీక్ష నేటి శుక్రవరం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఉంటుందన్నారు.పరీక్ష రాసే వారు పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.ఉదయం 10 గంటల నుండి విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతిస్తామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని అన్నారు. హాల్ టికెట్,హెచ్ బి పెన్సిల్ తో పాటు పెన్ (నీలం/నలుపు) తప్పనిసరిగా విద్యార్థులు తమ వెంట తీసుకోరావాలని తెలిపారు. పరీక్ష మొదలైన సమయం ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా విద్యార్థులను పరీక్షకు అనుమతించమని తెలియజేశారు.

# ప్రశ్నించే గొంతుకగానే మల్లన్న ఉండాలి

మరిపెడ, మే 23,మేజర్ న్యూస్(సూర్య):ఎన్ని అడ్డకుంలొచ్చినా,ఎంత మంది అవాంతరాలు సృష్టించినా,అసత్యాలు ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామీలకు తూచ తప్పకుండా అమలు చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పై ఉంచిన నమ్మకానికి ప్రభుత్వం ఎప్పటికి కట్టుబడి ఉంటుందని, శాసనసభ్యులను,లొక్ సభ సభ్యులను బలపర్చిన విధంగానే నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికలో సోనియమ్మ, సీఎం రేవంత్ రెడ్డి ఎంపిక చేసిన తీన్మార్ మల్లన్నను కూడా గెలిపించాలని కోరారు.గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎంపీ అభ్యర్థులు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి లతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిరంకుశత్వాన్ని ఒంటరిగా ఎదురించి, ప్రజా గొంతుకగా నిలిచిన తీన్మార్ మల్లన్న 39వ నెంబరులో ఉన్నా రెండో స్థానంలో నిలిచిన శక్తి మల్లన్న అన్నారు.నాడు ఎవరి సపోర్టు లేకుండానే పోరాడిన మల్లన్నకు నేడు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం అందరి బలం ఉంది కావున డోర్నకల్ అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ గెలిచి ఐదు నెలలు అయినా మూడు నెలలే పాలించే అవకాశం వచ్చిందని,మిగతా రెండు నెలలు కోడ్ అడ్డంగి వచ్చిందన్నారు. అయినా ఐదుగ్యారంటీలను పట్టాలెక్కించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.అదే విధంగా తల తాకట్టు పెట్టి అయినా రానున్న ఆగస్టు 15వరకు రైతుల ఇస్తామన్నా రూ.2లక్షల రుణ మాఫీ చేసి తీరతామన్నారు. గత పాలకు పంట బీమాను సైతం నిర్లక్ష్యం చేయటంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందక అప్పుల పాలయ్యారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పంట బీమా తీసుకొచ్చి రైతు కట్టాల్సిన ప్రీమియం కూడా రేవంత్ సర్కారే కడుతుందని హామీ ఇచ్చారు. ఆఖరికి విత్తానాలకు కూడా చెల్లింపులు చేయకుండా రాష్ట్రానికి మొత్తం మొండి చేయి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి రైతు పక్షాన పోరాడుతుందని, సన్నాలు పండించే ప్రతి ఒక్క రైతుకు బోనస్ వేస్తామన్నారు. దీంతో సన్నాల పంట దిగుబడి పెరుగతుందని,తద్వారా గురుకులాలు,రేషన్ షాపుల్లో, వసతి గృహాల్లో అందరికి సన్న బియ్యం ఆహారం విద్యార్థులకు పెట్టవచ్చన్నారు. దొడ్డు వడ్లద్వారా రైతులు నష్టపోతున్నారని,తద్వార



ప్రభుత్వం కూడా నష్టపోతుందన్నారు.వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు వరి వేయొద్దు అన్ని గత పాలకులు నేడు ముసలి కన్నీరు కార్చడం హాస్యస్పదంగా ఉందన్నారు.

### పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిలా ఉంటా: తీన్మార్ మల్లన్న

పట్టభద్రులకు,ప్రభుత్వానికి వారధిలా ఉంటానని,రానున్న ఎన్నికలో తనని గెలిపిస్తే చట్టసభల్లో నిరుద్యోగ గొంతుక అవుతానని వరంగల్, ఖమ్మం, నల్ల గొండ పట్టభద్రుల ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఎన్నికల హడావిడి ముగిసినాక ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,గ్రూపు -2, డీఎస్సీ, కానిస్టేబుల్, వివిధ పోస్టులను క్రమేపీ విడుదల చేసేలా చూస్తామన్నారు.ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తప్పకుండా నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి,టీపీసీసీ కో ఆర్డినేటర్ సంజీవరెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధాబాయి,జిల్లా ఇంచార్జి రమేష్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి,జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఐలమల్లు, గంగయ్య,అజీజ్,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి,గంధసిరి అంబరీష, పానుగోతు రాంలాల్,అఫ్జల్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, మారబోయిన వెంకటేశ్వర్లు, రాజశేఖర్,గునిగంటి కమలాకర్,నవీన్,రవీందర్, వెంకన్న,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలి

### కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మే 22 , మేజర్ న్యూస్ : రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని, వారిని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వానాకాలం పంట కు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారన్నారు. జిల్లాలో మొత్తం 237 విత్తనాలు, 238 ఎరువులు, 183 పురుగు మందుల లైసెనస్డ్ డీలర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, విత్తన, ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేయాలని, నకిలీ, కల్తీ విత్తనాల సరఫరా



జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వానాకాలం పంట కోసం నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులు, విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఈ టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 9398616041 వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే రైతుల సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కరించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో ఎటువంటి కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. అదే విధంగా రోజూ వారీ నివేదికను సమర్పించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు ఫార్మ్ - డీ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి, నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణాదారులు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. కాల పరిమితి అయిపోయిన పురుగు మందుల అమ్మకాలు చేసినా, పీసీలు లైసెన్స్ లో పొందుపరచకుండా స్టాక్ అమ్మినా, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా దుకాణాదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సరిగా లేకుండా అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా దుకాణాదారుల యజమానులకు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సప్లై యాక్ట్ 1951, క్రిమిసంహారక చట్టం 1968 ప్రకారం రూ. 10,000 నుంచి రూ. 50,000 వరకు జరిమానా, ఒక నెల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం




జరుగుతుందని తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మినా, కాలపరిమితి లేని విత్తనాలు అమ్మినా, లైసెన్స్ లేకుండా లేదా లైసెన్స్ రెన్యూవల్ చేయకుండా వ్యాపారం చేసినా, విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా, బిల్లుల్లో లాట్ నెంబర్లు రాయకపోయినా, నెలవారీ నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించకపోయినా దుకాణాదారుల యజమానులపై విత్తనాల చట్టం 1966 సీడ్ రూల్స్ - 1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈసీ చట్టం - 1955 కింద కేసులు నమోదు చేసి, ఒక నెల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయిస్తామని అధికారులు, డీలర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ వినోద్ కుమార్, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, ఏ.డి. ఏ లు,అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగు మందుల దుకాణాదారుల యజమానులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీజీపీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం



**- మోదీ హయాంలోనే ప్రపంచంలోనే 5వ స్థానానికి దేశం**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డి**

మరిపెడ,మే 23,మేజర్ న్యూస్(సూర్య): బీజేపీ తోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని,బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యావంతులు ఓటు అమ్ముకోకూడదని, అభివృద్ధికి ఓటు వేసి మేధావి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని గెలిపించాలన్నారు.మచ్చలేని నాయకుడిగా ఉన్న అభ్యర్థిని బీజేపీ నిలబెట్టిందని,ఏబీపీవీ నుంచి జాతీయ స్థాయికి ఎదిగి విద్యార్థుల కోసం పోరాడిని ప్రేమేందర్ రెడ్డిని బలపర్చాలన్నారు.వరంగల్ నల్లగొండ ఖమ్మం మూడు జిల్లాల్లో 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు, ఉద్యోగులు బాధ్యత యుతంగా ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా దేశంలో మోడీ హాయంలో విశేషంగా దేశం అభివృద్ధి జరిగిందని, దేశం మోదీ హయంలో 5 స్థానంలో నిలిచిందన్నారు. అంతేకాకుండా జి20 సమ్మిట్ కూడా విజయవంతంగా దేశంలో నిర్వహించుకున్నామని, అన్ని దేశాలు మోడీని కీర్తిస్తున్నాయన్నారు. పాలనలో.. దేశ భద్రత.. అంతర్గత భద్రత లో బిజెపి విశేష కృషి చేస్తోందన్నారు. బెంగుళూరు,తమిళనాడు ప్రచారంలో ప్రతి పక్ష కాంగ్రెస్ విద్వేషాలు రెచ్చగొతుడు ప్రసంగాలు చేస్తున్నారన్నరా. కేంద్ర ప్రభుత్వం నేదు దేశంలో రోడ్ల నుంచి మొదలుకుని.. రైల్వే వరకు దేశంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరచిందన్నారు.ఆయన గెలుపుతో రానున్న రోజుల్లో ఈ ప్రాంతం నిరుద్యోగులకు మేలు జరుగుతుందని..చట్ట సభల్లో బీజీపీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది.రానున్న ఎన్నికల్లో తప్పకుండా గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి కొండాపురం జగన్,నియోజకవర్గ కన్వీనర్ బల్మూరి వెంకట్ రెడ్డి,బీజేపీ నాయకురాలు సంగీత, జిల్లా ప్రధాన కార్యదర్శి దర్మారపు వెంకన్న,మండల అధ్యక్షుడు కట్రోజు గంగాధర్,పట్టణ అధ్యక్షుడు భూక్య లింగం నాయక్ ,నాయకులు భూక్య కృష్ణ,బింగి రమేష్, పాల్వాయి భాస్కర్,జనార్ధన్, హుస్సేన్,జగన్, చిన్నగూడురు మండల అధ్యక్షుడు గుగులోత్ లక్ష్మణ్ నాయక్,తదితరులున్నారు.

## హనుమద్గిరి శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవములు




హనుమకొండ టౌన్, మే 23, మేజర్ న్యూస్: హన్మకొండ పద్మాక్షి దేవాలయం రోడ్డులోని హనుమద్గిరి శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 24 నుండి వచ్చేనెల 1 వరకు స్వామివారికి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్షులు గందె క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల రవికుమార్ లు తెలిపారు. గురువారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27న పదవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అష్టోత్తర శత పట్టాభిషేకం లోక కళ్యాణార్థం నిర్వహించనున్నామన్నారు. 28న స్వామివారికి సహస్రనామార్చన, 29న సుందరకాండ సహిత సుదర్శన మహాయాగం, 31న సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం, వచ్చే నెల 1న హనుమాన్ జన్మ ఉత్సవం సందర్భంగా శ్రీ ఆంజనేయం ముందు వరప్రతి సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, సభ్యులు రాజు, మహేందర్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో పట్టభద్రుల ఓటర్లు 1697....!

**రెండు పోలింగ్ బూత్ ల ఏర్పాటు...**

**అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణికుమార్**



చెన్నారావుపేట మే 23 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండలంలో పట్టభద్రుల ఓటర్లు మొత్తం 1697 మంది ఉన్నారని అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణి కుమార్ గురువారం తెలిపారు. ఈ నెల 27న సోమవారం వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 153, 154 రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 153 పోలింగ్ బూత్ లో 588 మంది పురుషులు, 271 మంది స్త్రీలు మొత్తం 859 మంది, 154 పోలింగ్ బూత్ లో 577 మంది పురుషులు, 261 మంది స్త్రీలు మొత్తం 838 మంది రెండు బూత్ లలో కలిపి మొత్తం 1697 మంది పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గ్రామాలలోని పట్టబద్రులు చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకొని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ బూత్ లలో ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## ఖోఖో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డి.వై.ఎస్.ఓ టీ.వీఎల్ సత్యావాణి

గీసుగొండ మే23 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ చైర్ పర్సన్,వరంగల్ జిల్లా యూత్ స్పోరట్స్ అండ్ గేమ్స్ అధికారి అనుమతితో గీసుగొండ మండలంలోని ఉన్నత పాఠశాలలో మే 2వతేదీ నుండి జరుగుతున్న వేసవి ఖోఖో శిక్షణ శిబిరాన్ని వరంగల్ జిల్లా యూత్ స్పోరట్స్ అండ్ గేమ్స్ అధికారి టీ.వీ.ఎల్ సత్యవాణి సందర్శించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోని క్రీడలలో రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో క్యాంపు ఇన్చార్జ్ కోట రాంబాబు,క్రీడాకారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న మునిగల రాజు బృందం



ధర్మసాగర్ మే 23( సూర్య) మండల కేంద్రంలోని మల్లకపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తున్న మునిగల రాజు బృందం గురువారం ఎలక్షన్ ప్రచారం లో భాగంగా బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునిగల రాజు ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని పట్టభద్రులను కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిగల రాజు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామంలో మద్యం మత్తులో వ్యక్తి మృతి



పరకాల రూరల్ మే 23 మేజర్ న్యూస్: నడి కూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన దూదిపాల ఇంద్రసేనారెడ్డి. వయస్సు 50 మద్యానికి బానిసై గత కొన్ని ఏళ్లుగా కుటుంబానికి దూరం ఉంటూ స్వగృహంలో నివసిస్తూ 22వ తేదీ రాత్రి గ్రామంలోని మసీదు వద్ద సిమెంట్ బెంచి పై పడుకోగా 23 న తెల్లవారి గ్రామస్తులు చూసేసరికి కదలిక లేక మృతి చెంది ఉండగా గ్రామస్తులు చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలపడం జరిగింది. మృతుడి భార్య దూదిపాల శోభ స్వగ్రామానికి చేరుకొని భర్త మృతికి ఎవరు కారణం కాదు అని మద్యం మత్తులో లేక గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రమేష్ తెలియజేశారు. మృతుడికి ఒక కొడుకు శ్రీపాల్ రెడ్డి ఒక కూతురు రక్షిత కలరు.

# తీన్మార్ మల్లన్న ఒక బ్లాక్ మేయిలర్

### ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య,సుంకె రవి శంకర్



స్టేషన్ ఘనపూర్, మే23,మేజర్ న్యూస్(సూర్య): ఒక బ్లాక్ మేయిలర్ తీన్మార్ మల్లన్నకు విద్యావంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డికి మధ్య జరుగుతున్న పోటీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంఛార్జ్ తాటికొండ రాజయ్య,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సుంకె రవి శంకర్ అన్నారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూర్,ఇప్పగూడెం గ్రామాలలో 200 మంది గ్రాడ్యుయేట్స్ తో నిర్వహించిన ఎమ్మెల్సీ ఉపఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.రాజయ్య,రవి శంకర్ మాట్లాడుతూపామునూర్ గ్రామంలో మొత్తం 75 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. అందులో గ్రామంలో 42 ఉన్నారు, 33 మంది బయటి ప్రదేశాల్లో ఉన్నారు. అలాంటి వారందరిని రప్పించి ఓటింగ్ శాతాన్ని కూడా పెంచాలని తెలిపారు.అలాగేనమిలిగొండ గ్రామంలో 90 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని 60 మంది బయటిప్రదేశాల్లో ఉన్నారు 30 మంది గ్రామంలో ఉన్నారన్నారు. గ్రామాల్లో ఉన్న వాళ్ళను ఎప్పటికప్పుడు కలిసి మాట్లాడుతూనే దూరప్రాంతాల్లో ఉన్న వాళ్ళను ఫోన్ల ద్వారా మాట్లాడుతూ వారిని ఇక్కడికి రప్పించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి రాకేష్ రెడ్డికి ఓటేసే విదంగా చూడాల్సిన బాధ్యత బూత్ ఇన్చార్జిలమీద ఉందన్నారు.అదేవిధంగా ఇప్పగూడెం గ్రామంలో 170 మంది గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయని అందులో 70 మంది గ్రామంలో ఉంటే 100 మంది దూరప్రాంతాల్లో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే రంగరాయిగూడెంలో 25 ఓట్లు ఉంటే 13 మంది గ్రామంలో, 12 మంది దూరప్రాంతాల్లో వున్నారని వాళ్ళందరిని రప్పించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటేయించాలన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలు వినే ఇప్పటికే రాష్ట్ర ప్రజలు మోసపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో పట్టభద్రులందరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన తీన్మార్ మల్లన్న అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేసాడని ఆరోపించారు. కానీ నేడు అదే సోషల్ మీడియా వేదిక గా అతను చేసినటువంటి అక్రమాలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నామని ఇలాంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక గ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు.అద్భుతమైన వాగ్దాటి పోరాటపటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేటుదన్నారు.2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటి రంగంలో 24 లక్షల ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో పామునూర్ బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కనకం గణేష్,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మండల నాయకులు కలకోల శివ,ఒగ్గు రాజు,గాదె రాజు,సురేందర్ రెడ్డి,రాజేష్ ఖన్న, బొంకూరి మహేష్,గుండె మల్లేశంతదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి

### కౌన్సిలర్ పూర్ణ చారి

పరకాల రూరల్ మే 23 మేజర్ న్యూస్: వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పరకాల మండల అధ్యక్షులు ముష్క దేవేందర్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో విద్యావేత్తలు పట్టబద్రుల వద్దకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి కి మద్దతుగా పరకాల రూరల్ గ్రామాలైన మలకపేట. లక్ష్మీపురం. హైబోతుపల్లి, నాగారం. వెంకటాపురం, పైడిపల్లి గ్రామాల లోని పట్టభద్రులను, విద్యావేత్తలను కలుసుకొని రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో క్రమ సంఖ్య 1 పై మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి, వారి పక్షనా కొట్లాడే గొంతుకు అండగా నిలబడాలని అభ్యర్థించడం జరిగింది జరిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, రామకృష్ణ, దోమల నాగేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు



చిట్యాల, మే 23 మేజర్ న్యూస్: గౌతమ బుద్ధుని జన్మ దిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుని చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధిసత్వుడిగా జన్మించి సమాజానికి ధర్మమార్గాన్ని చూపి గొప్ప గురువు అయ్యారని, దేశంలోని ప్రజలు మహిళలు సమానత్వంతో కలిసి ఉండాలని గౌరవంతో జీవించుటకు వారిని చైతన్య వంతులను చేయడంలో ఎంతో క్రృషి చేశారని అన్నారు. రెండు రాజ్యాల మధ్య నదీ జలాల వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించాడన్నారు. బౌద్ధ దీక్ష బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రచనకు ప్రేరణ అయిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందించడాని తెలిపారు. మహానీయుడు దేశానికి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, ఉపాధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్, మైదం మహేశ్, కట్కూరి మొగిలి, గడ్డం సదానందం, రాజమౌళి, సంధ్య, ప్రతాప్, చందర్ పాల్గొన్నారు.



## డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ని కలిసిన మండల ముదిరాజులు

నెల్లికుదురుమే 23 మేజర్ న్యూస్(సూర్య) ముదిరాజుల అభివృద్ధికికృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మహాసభల అధ్యక్షులు శాసనసభ మండలిడిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలిపినట్లుగామోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ అన్నారు.గురువారం నెల్లికుదురుమండల నైనాల గ్రామ ముదిరాజులుమోప రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ఆధ్వర్యంలోమోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ తో కలిసిహనుమకొండలోబండ ప్రకాష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూనైనాల గ్రామ పెద్దమ్మ తల్లి గుడినిర్మాణం, కమ్యూనిటీ హాల్,నెల్లికుదురుఫిష్ మార్కెట్ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తమ సమస్యల గురించి తెలుపగాబండ ప్రకాష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులుబత్తిని వెంకన్న,నారా బోయిన వెంకన్న, తోటయాకయ్య, తోటనరసయ్య, నారబోయినమల్లయ్య, యాకయ్య, వీరస్వామి, గుట్టయ్య, అనిల్ ,సురేష్ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

